

కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాసులు



హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో తూకం వేసిన బస్తాలు, రైతులు ఆరబోసుకున్న వడ్లు



కొనుగోలు కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉంచిన ప్యాడీక్లీనర్ మిషన్

# ముమ్మరంగా సేకరణ



తూకం వేసిన ధాన్యం బస్తాలను లారీలో లోడ్ చేస్తున్న హమాలీలు

- హుస్నాబాద్‌లో జోరందుకున్న ధాన్యం కొనుగోళ్లు
- ఇప్పటి వరకు 1,06,726 క్వింటాళ్ల వడ్ల సేకరణ
- 27 పీఏసీఎస్‌లలో కొనుగోలు కేంద్రాలు
- విక్రయించిన 2,313 మంది రైతులు
- కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు
- నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ

హుస్నాబాద్, డిసెంబర్ 2 : హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డుతోపాటు హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో ధాన్యం కొనుగోళ్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఒకవైపు ఎన్నికల సందడి నెలకొన్నప్పటికీ కొనుగోళ్లకు ఏమాత్రం ఆటంకం లేకుండా అధికారులు నడిపించారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వడ్లను దళారులకు అమ్మి నష్టపోవద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో ధాన్యం సేకరిస్తున్నది. పీఏసీఎస్ ద్వారా హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో మొత్తం 27 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అక్టోబర్ 27వ తేదీ నుంచి కొనుగోళ్లు మొదలు కాగా, డిసెంబర్ 1వ తేదీ వరకు 1,06,726 క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 2,313 మంది రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. ఏ-గ్రేడ్ ధాన్యం రూ.2,260, బీ-గేడ్ ధాన్యం రూ.2,180 మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నారు. వడ్ల కొనుగోలు అనంతరం రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్‌లో ఆన్‌లైన్ చేస్తూ బ్యాంకుల్లో సత్వరంగా డబ్బులు జమయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

### కొనుగోలు కేంద్రాల్లో సకల సౌకర్యాలు..

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సౌకర్యాలు కల్పించినట్లు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి సుజన్‌బాబు తెలిపారు. రైతులకు సకాలంలో గోనెసంచులు అందించడం, తేమ శాతం మెరుగ్గా ఉన్న వడ్లను వెంటనే తూకం వేసి మిల్లులకు తరలించడం జరుగుతోందన్నారు. రైతులకు తాగునీటి సౌ కర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ధాన్యాన్ని శుద్ధి చేసుకునేందుకు సరిపడా ప్యాడీ క్లీనర్లను కూడా అందుబాటులో ఉంచామన్నారు. తేమశాతంలో, తూకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతు లు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చి స్వేచ్ఛగా విక్రయించుకోవాలని, దళారుల బారిన పడి మోసపోవద్దని ఆయన సూచించారు.

# కౌంటింగ్ సెంటర్ వద్ద పటిష్ఠ బందోబస్తు

- కౌంటింగ్ సెంటర్‌లోనికి సెల్‌ఫోన్ అనుమతి లేదు..
- సిద్దిపేట సీపీ ఎన్.శ్వేత



పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న సీపీ శ్వేత

సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 2 : సిద్దిపేట పట్టణ శివారులోని ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ శ్వేత తెలిపారు. నేడు జరిగే అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట బందోబస్తు గురించి పోలీస్ అధికారులకు సీపీ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కౌంటింగ్ సెంటర్ వద్ద, జిల్లా వ్యాప్తంగా 144సెక్షన్ అమలు చేసినట్లు చెఆప్పరు. కౌంటింగ్ సెంటర్‌లోకి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రికల్ వస్తువులకు అనుమతి లేదన్నారు. అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బందితో కౌంటింగ్ సెంటర్ వద్ద మూడంచెల బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ బందోబస్తును 8 సెక్టార్లుగా చేశామన్నారు. కౌంటింగ్ సెంటర్ లోపల విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది సెల్‌ఫోన్ తీసుకెళ్లకూడదన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ప్రజలు, నాయకులు, అనుచరులు గుంపులుగా చేరకుండా చూడాలన్నారు. అనుమతి లేని వాహనాలను, పోలింగ్ కేంద్రంలోకి పంపకూడదన్నారు. డీఎఫ్ఎండీ ద్వారా తనిఖీ చేసి లోపలికి పంపించాలన్నారు. కౌంటింగ్ సెంటర్ వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీసుల సలహాలు సూచనలు పాటించి సహకరించాలని సీపీ శ్వేత అన్నారు.

### జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలో గల కౌంటింగ్ సెంటర్‌తోపాటు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేసినట్లు సీపీ శ్వేత తెలిపారు. నలుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులు గుంపులుగా తిరగవద్దన్నారు. పార్టీ కండువాలు, పార్టీ జెండాలు ధరించవద్దని.. ప్లకార్డులు ప్రదర్శించవద్దన్నారు. మైకులు, లౌడ్ స్పీకర్‌లు వాడరాదని.. ఉపన్యాసాలు ఇవ్వకూడదన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, పటాకులు కాల్చడం వంటివి నిర్వహించడం నేరంగా పరిగణించడంతోపాటు సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు.

### కౌంటింగ్ సెంటర్‌కు వెళ్లాల్సిన దారులు

- ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలోని ఈబ్లాక్‌లో ఏర్పాటు చేసిన గజ్వేల్ నియోజకవర్గ కౌంటింగ్ సెంటర్‌కు వచ్చే కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు పొన్నాల గ్రామం నుంచి వచ్చి గ్రామశివారులో ఉన్న దుర్గామాత ఆలయం వెనుక ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్క్ చేసుకొని అక్కడే ఏర్పాటు చేసిన బారికేడ్ నుంచి కౌంటింగ్ సెంటర్‌కు వెళ్లాలి.
- ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలోని సీ-బ్లాక్‌లో ఏర్పాటు చేసిన హుస్నాబాద్ నియోజకవర్గ కౌంటింగ్ సెంటర్‌కు వచ్చే కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు హనుమాన్ ఆలయం, పోలీస్ కన్వెన్షన్ హాల్ పక్కన ఉన్న టీహెచ్‌ఆర్‌నగర్ రోడ్‌లో ముందుకు వెళ్లి గెస్ట్ హౌస్ పక్క నుంచి ఇందూర్ కళాశాల లోనికి వెళ్లి అక్కడ పార్కింగ్ ప్రదేశంలో వాహనాలు పార్క్ చేసి కౌంటింగ్ సెంటర్‌కు వెళ్లాలి..
- ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలోని డీ-బ్లాక్ లో ఏర్పాటు చేసిన సిద్దిపేట నియోజకవర్గ కౌంటింగ్ సెంటర్‌కు వచ్చే కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు హనుమాన్ ఆలయం, పోలీస్ కన్వెన్షన్ హాల్ పక్కన ఉన్న టీహెచ్‌ఆర్‌నగర్ రోడ్‌లో ముందుకు వెళ్లి ఇందూర్ కళాశాల క్యాంటీన్ వద్ద ఏర్పాటు చేసిన ప్రదేశం నుంచి లోనికి వెళ్లి అక్కడ పార్కింగ్ ప్రదేశంలో వాహనాలు పార్క్ చేసి కౌంటింగ్ సెంటర్‌కు వెళ్లాలి..
- ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలోని ఏ-బ్లాక్ లో ఏర్పాటు చేసిన దుబ్బాక నియోజకవర్గ కౌంటింగ్ సెంటర్‌కు వచ్చే కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు హనుమాన్ ఆలయం, పోలీస్ కన్వెన్షన్ రోడ్ ఇందూర్ కళాశాల గెస్ట్ హౌస్ పక్క నుంచి లోనికి వెళ్లి అక్కడ పార్కింగ్ ప్రదేశంలో వాహనాలు పార్క్ చేసి కౌంటింగ్ సెంటర్‌కు వెళ్లాలి..
- ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు హనుమాన్ ఆలయం, పోలీస్ కన్వెన్షన్ హాల్ పక్కన ఉన్న టీహెచ్‌ఆర్‌నగర్ రోడ్‌లో ముందుకు వెళ్లి ఇందూర్ కళాశాల క్యాంటీన్ వద్ద ఏర్పాటు చేసిన ప్రదేశం నుండి లోనికి వెళ్లి ఎడమ వైపు పార్కింగ్ ప్రదేశంలో వాహనాలు పార్క్ చేసి మీడియా పాయింట్‌కు వెళ్లాలి.
- ఆర్వో జారీ చేసిన పాసులు ఉన్న వారిని మాత్రమే లోనికి అనుమతిస్తారని సీపీ తెలిపారు.
- పొన్నాల నుంచి సిద్దిపేటకు వెళ్లే వాహనదారులు.. పొన్నాల గ్రామం నుంచి రాజీవ్ రహదారి పొన్నాల దాబాల నుంచి సిద్దిపేట పట్టణానికి వెళ్లాలి..
- సిద్దిపేట నుంచి పొన్నాల వెళ్లే వాహనదారులు.. పొన్నాల దాబాల నుంచి రాజీవ్ రహదారి రోడ్ నుంచి పొన్నాల గ్రామానికి వెళ్లాలి.



పాల్గొన్న పోలీస్ అధికారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**KIDNEY STONES**

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్దులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353-All

★ హైదరాబాద్‌లో వృద్దులను వారి ఇంట్లోనే ఉండి చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీతం: 14-25 వేలు. ఏజెంట్ కమీషన్: 3-5 వేలు. 20-50 సం||. హేమ హోంకేర్: 7330746999.
NT-320941-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657